క్లుప్తంగా

తూడు తొలగింపు పనుల పరిశీలన


ఆచంట వేమవరంలో తూడు తొలగింపు పర్యవేక్షిస్తున్న నాయకులు

పెనుగొండ: ఆచంట వేమవరంలో సాగునీటి ఇబ్బందులకు సత్వర చర్యలు చేపట్టాలని మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశాలు జారీ చేయడంతో కొడమంచిలి కాలువ, దేవ కాలువ, జగ్గరాజు కాలువల్లో తూడు తొలగింపు చర్యలు నిర్వహించారు. రెండు రోజులుగా తూడు తొలగింపును నిర్వహించడంతో శివారు ప్రాంతాలకు నీటి ఇబ్బందులు లేకుండా వరిచేలకు చేరుతుండడంతో రైతులు ఆనందం వెలిబుచ్చారు. తూడు తొలగింపును బుధవారం సర్పంచ్ జక్కంశెట్టి చంటి, ఉప సర్పంచ్ కొండేటి సురేష్, కార్పొరేషన్ డైరెక్టరు అందే నాగ బసవన్న, గుడాల చిరంజీవి, సత్యనారాయణ, సూరిబాబు, నాగరాజులు పర్యవేక్షించారు.

వైఎన్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కనకారావు


కనకారావు

నరసాపురం: వైఎన్ కళాశాల ప్రిన్సిపాల్‌గా చింతపల్లి కనకారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన వైస్ ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. ఎలక్ట్రానిక్స్ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా, స్టూడెంట్స్ కో–ఆర్డినేటర్‌గా కూడా పని చేశారు. అందరి సహకారంతో కళాశాల అభివృద్ధికి, కళాశాల పాలనా వ్యవహారాలు సవ్యంగా సాగడానికి కృషి చేస్తానని చెప్పారు. నూతనంగా ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన కనకారావును కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, కళాశాల పాలకవర్గ ప్రతినిధులు అభినందించారు.

నేడు రెండు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష

యలమంచిలి: మండలంలోని ఇలపకుర్రు గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ప్రారంభిస్తారని పేర్కొన్నారు. శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తారని, ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బుచ్చిరాజు కోరారు.

యాళ్లవానిగరువులో

పాలకొల్లు అర్బన్: మండలంలోని యాళ్లవానిగరువు గ్రామ సచివాలయం –2 లో జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరం సెయింట్ మేరీస్ స్కూల్ ఆవరణలో గురువారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఈ శిబిరంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

నరసాపురం ఏడీగా రాజశేఖర్


కె రాజశేఖర్

నరసాపురం రూరల్: మండల వ్యవసాయ శాఖ అధికారిగా కె.రాజశేఖర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పాలకొల్లు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈయన గతంలో కూడా నరసాపురంలో ఇదే హోదాలో సేవలందించారు. అనంతరం రాజశేఖర్ ఏడీఏ ఈదా అనిల్ కుమారిని కలిశారు. కార్యాలయ సిబ్బంది రాజశేఖర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు సేవలందించడంలో నిరంతరం అందుబాటులో ఉంటానని రాజశేఖర్ పేర్కొన్నారు.

ప్రతి పౌరుడు పోలీసులా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

సాక్షి, భీమవరం: ప్రజలకు ఆపద సమయంలో వెనకడుగు వేయకుండా పోరాటం చేసేది సైనికులు, పోలీసులేనని భీమవరం టూటౌన్ సీఐ జి.శ్రీనివాస్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక డీఎన్నార్ కళాశాలలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు మాట్లాడుతూ ప్రతి పౌరుడు పోలీసులా ఉన్నప్పుడే శాంతిభద్రతలు పరిరక్షించుకోగలమన్నారు. అనంతరం విద్యార్థులకు మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శాంతకుమారి, చెరుకువాడ రంగసాయి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ అనిల్ దేవ్, ఏవో పి.రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జగనన్న ఆరోగ్య సురక్ష


నరసాపురం రూరల్: కాళీపట్నం మాట్లాడుతున్న చీఫ్ విప్ ప్రసాదరాజు


యలమంచిలి: కనకాయలంక వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

నరసాపురం రూరల్: పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం సారవ గ్రామ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకోసం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సారవ గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని, రాజుల్లంక గ్రామంలో రూ.26 లక్షలతో దర్భరేవు చానెల్‌పై నిర్మించిన ఫుట్‌పాత్ బ్రిడ్జి, సీసీ రహదారులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, సర్పంచ్‌లు కైల లావణ్య, సీతారామరాజు, ఎంపీటీసీ సభ్యురాలు కడలి లక్ష్మీదుర్గ, కడలి రాంబాబు, మల్లుల ముత్యాలు, కంకటాల పెద్దిరాజు, తిరుమాని నాగరాజు, గొట్టుముక్కల సూరిబాబు, కడలి అబద్దం, అయినంపూడి బాపిరాజు పాల్గొన్నారు.

మొగల్తూరులో

మండలంలోని కాళీపట్నం గ్రామ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రసాదరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని రంగాల్లోనూ ప్రజలు విప్లవాత్మకమైన మార్పులు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, సర్పంచ్ మేడిద సౌజన్య, ఎంపీటీసీ సభ్యురాలు టి.వెంకటలక్ష్మి, చల్లా రమేష్, టి.వెంకన్న, కవురు పెద్దిరాజు, జి.జయరాజు, నేతల దాసు, బాలం దాసు, బొక్క అంజి, గుబ్బల సత్యనారాయణ పాల్గొన్నారు.


పాలకొల్లు అర్బన్: యాళ్లవానిగరువులో సురక్ష శిబిరంలో ఆరోగ్య కిట్‌ను అందిస్తున్న ఆర్డీఓ డా.ఎం.అత్యుత్ అంబరీస్


పెనుగొండ: దేవలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: రాష్ట్రంలోని ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో వాడవాడలా జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. పాలకొల్లు మండలం యాళ్లవానిగరువులో సెయింట్ మేరీస్ స్కూల్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబరు 15వరకు జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాలు ముగిసిన వెంటనే జనంలో జగనన్న కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, చింతలపూడి, దెందులూరు పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, పార్టీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు పాల్గొన్నారు. అలాగే ఈ శిబిరాన్ని నరసాపురం నూతన ఆర్డీవో డా.ఎం అచ్యుతాంబరీస్ పరిశీలించి వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

జగనన్న ఆరోగ్యసురక్ష పేదలకు వరం

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట వరం లాంటిదని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద) అన్నారు. బుధవారం పెనుగొండ మండలం దేవలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించారు. ఆరోగ్యశ్రీని పటిష్టంగా అమలు చేయడమే కాకుండా, పేదల ఇంటి వద్దకే వైద్యాన్ని అందించడానికి జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పాలవర్తి సుబ్రహ్మణ్యం, తోలేటి శ్రీనివాస్, ఏఎంసీ డైరక్టరు కుసుమే రాంబాబు, సచివాలయ మండల కన్వీనరు, దేవ ఉప సర్పంచ్ సాకా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, పార్టీ నాయకులు పోడూరి రామయ్య, మద్రే ప్రసాద్, తవటికి సత్యనారాయణ, బొక్కా మార్కెండేయులు, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

కరుగోరుమిల్లిలో

ఆచంట మండలం కరుగోరుమిల్లిలో జగనన్న ఆరోగ్య సురక్షను బుధవారం నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య, ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి, సర్పంచ్ అల్లం పద్మావతి, కందరవల్లి సర్పంచ్ బోడపాటి బుల్లియ్య ముత్యాల నాగేశ్వరరావు, సలాది రంగారావు, మొల్లేటి రామకృష్ణ, కొక్కిరి రాంబాబు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం

యలమంచిలి: ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే జగనన్న లక్ష్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. కనకాయలంక గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అందువల్లే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గోపి చెప్పారు. శిబిరంలో డాక్టర్ వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్, డాక్టర్ జాన్ లియో, డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ సిద్దా భారతీ రాణి, డాక్టర్ సంతోష్ కంటి వైద్య నిపుణుడు డాక్టర్ నవకిరణ్‌లు రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు యడ్ల తాతాజీ, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పార్టీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు, సర్పంచ్ మద్దా శ్రీనివాసరావు వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వలవల ప్రసాద్, నాయకులు పులి కాశీ విశ్వేశ్వర కేశవమూర్తి, పులి సుబ్రహ్మణ్యం, చిట్టిమేను ప్రసాద్‌యాదవ్, యన్నాబత్తుల సుధీర్, పులి గోపాలం, చింద్రిపు గణపతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దసరా ఉత్సవాలు


పెనుగొండ: సిద్ధాంతంలో కనకదుర్గమ్మ గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


పాలకొల్లు సెంట్రల్: దుర్గమ్మ ఊరేగింపు యువత సందడి

నరసాపురం రూరల్: శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలను పురస్కరించుకుని మండలంలోని పసలదీవి గ్రామంలో కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి పందిరి వద్ద బుధవారం అఖండ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత రాత్రి నిర్వహించిన వేలం పాటలో అమ్మవారి వద్ద ఉంచిన 20 కిలోల లడ్డూను గ్రామానికి చెందిన పెచ్చెట్టి ప్రసాద్ రూ.20,501లకు వేలంలో దక్కించుకున్నారు. వైఎస్ పాలెంలోని మేడిదవారి మెరకలో కూడా అన్నసమారాధన నిర్వహించారు. యర్రంశెట్టిపాలెం, సారవ, ఎల్బీచర్ల, రుస్తుంబాద, చిట్టవరం తదితర గ్రామాల్లో అమ్మవార్ల విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు భారీ ఊరేగింపుతో విచిత్ర వేషధారణలు, ఆసాదుల నృత్యాలు, బాణసంచా, బ్యాండు మేళాల మధ్య ఊరేగింపుగా గ్రామోత్సవాలు నిర్వహించారు.


నరసాపురం రూరల్: పసలదీవిలో అన్నసమారాధన నిర్వహిస్తున్న దృశ్యం

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: దేవిశరన్నవరాత్రులు సందర్భంగా పట్టణంలో వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన అమ్మవార్లు తొమ్మిది రోజులు పాటు భక్తులతో అత్యంత వైభవంగా పూజలందుకున్నారు. బుధవారం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా తీన్‌మార్ డప్పులతో, గరగల నృత్యాలతో అమ్మవార్లను అత్యంత వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నరసాపురం కెనాల్‌లో, కొందరు నరసాపురం గోదావరిలో అమ్మవార్లను నిమజ్జనం చేశారు.

వేడుకగా దుర్గమ్మ గ్రామోత్సవం

పెనుగొండ: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా సిద్ధాంతం తానేష్ పాలెంలో శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కనకదుర్గమ్మ గ్రామోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న అమ్మవారి ప్రతిమకు అభిషేకంలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి స్వరూప ప్రతిమలతో గ్రామోత్సవం నిర్వహించారు. ప్రకాశరావు వీధి, బాలల ఉవజన సంఘం, ఘటాల దిబ్బ శెట్టిబలిజల సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవాలు నిర్వహించి, కేదారీఘాట్‌లోని వశిష్టా గోదావరిలో నిమజ్జనం చేశారు.

సుందరంగా పెద్దింట్లమ్మ ఆలయ నిర్మాణం


మల్లప్పదిబ్బలో పెద్దింట్లమ్మ ఆలయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: స్థానిక మల్లప్పదిబ్బలో ప్రసిద్ధి చెందిన పెద్దింట్లమ్మ అమ్మవారి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పెద్దింట్లమ్మ వారి ఆలయ నిర్మాణాన్ని బుధవారం పరిశీలించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ నిర్మాణాన్ని చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణం తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. త్వరగా నిర్మాణం పూర్తి చేసి ఆలయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి (బాబిరెడ్డి), చిన్నం రామిరెడ్డిలు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

వెంకట్రామపురంలో నూతనం నిర్మించనున్నటు రామాలయ నిర్మాణానికి బుధవారం శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ పిల్లి అనంతలక్ష్మీ నాగన్న దంపతులు శంకుస్థాపన చేయగా, మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు పాల్గొని భూమి పూజ నిర్వహించారు.

నడిపూడిలో అభివృద్ధిపనులు

పెనుగొండ మండలం నడిపూడిలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. నడిపూడి అభివృద్ధి పనులపై స్థానికులు బుధవారం తూర్పుపాలెంలో కలవడంతో, అధికారులతో సమీక్ష నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో పాటు, ఇతర నిధులతో చేపట్టిన అభివృద్ధిపనులు పూర్తి చేయాలని స్థానిక నాయకులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), నడిపూడి ఉప సర్పంచ్ పూరిళ్ల శ్రీను, ఎంపీడీవో ఎస్ శ్రీనివాస్ దొర తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే రంగనాథరాజు


నెగ్గిపూడిలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పెనుమంట్ర: పెనుమంట్ర మండలం నెగ్గిపూడి గ్రామంలోగల శ్రీవనువులమ్మ, శ్రీకనకదుర్గమ్మ అమ్మవార్ల నవరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని బుధవారం మాజీ మంత్రి, ఆచంట నియోజకవర్గ శాసన సభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆలయాలను సందర్శించి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యుడు,సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు రంగనాథరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలసాయిరెడ్డి, మండల మాజీ అధ్యక్షులు సత్తి విష్ణుకుమార్‌రెడ్డి, ఆచంట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు కీర్తి కనకయ్య, పాలసత్తిరామిరెడ్డి, వెలగల బాలాజీరెడ్డి, సత్తి పరమేశ్వరరెడ్డి, ఆలయ అధికారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి లేబర్ బడ్జెట్ సమావేశాలు

పెనుమంట్ర: మండలంలోగల 18 గ్రా పంచాయతీలలో ఈ నెల 26 నుంచి నవంబరు 4 వరకూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులపై గ్రామస్థాయిలో ప్రణాళిక పనుల నిర్వహణ 2024–25 సంవత్సరాలకు గాను లేబర్ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పి.పద్మజ తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 26న ఎస్‌జఇల్లిందలపర్రు, మల్లిపూడి, 27న జుత్తిగ, నత్తారామేశ్వరం, 28న గరువు, పెనుమంట్ర, 30న మాముదూరు, పాలమూరు, 31న వెలగలవారిపాలెం, బట్టల మగుటూరు, నవంబరు 1న సత్యవరం, కొయ్యేటిపాడు, 2న ఓడూరు, నెలమూరు, 3న ఆలమూరు, వెలగలేరు, 4న మార్టేరు, నెగ్గిపూడి గ్రామాలలో ఆయా గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద ఈ సభలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

వసుధ ఫౌండేషన్ సేవలు అభినందనీయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు

పాలకొల్లు అర్బన్: విద్య, వైద్య, సామాజిక రంగాలకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు అందిస్తున్న సేవలు అభినందనీయమని టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు అన్నారు. మండలంలోని పూలపల్లిలో ఆయన స్వగృహం వద్ద వసుధ ఫౌండేషన్ తరపున వెన్నుపూస పాడై మంచానికి పరిమితమైన జిన్నూరుపాలానికి చెందిన కె వంశీ, పక్షవాతంతో బాధపడుతున్న చింతపర్రుకి చెందిన పాలపర్తి బుద్దేశ్వరరావు, గుండె, కిడ్నీ నరాల బలహీనతతో బాధపడుతునన దర్భరేవు గ్రామానికి కల్లెపల్లి సుబ్బలక్ష్మికి ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని బుధవారం మేకా శేషుబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు, గంటా వెంకన్న, తాళం రవి, పెచ్చెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెచ్చెట్టిపాలెంలో నిత్యాన్నదాన సేవలు

పాలకొల్లు అర్బన్: విశ్వమానవ వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానం 2900 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పాలకొల్లు మండలం వడ్లవానిపాలెం పంచాయతీ పరిధిలోని పెచ్చెట్టిపాలానికి సేవలు విస్తరించినట్లు వేదిక అధ్యక్షుడు మల్లుల సురేష్ తెలిపారు. దీనిలో భాగంగా అనాధలు, ఆదరణలేని వృద్ధులకు ఇంటికే భోజనాలు అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు పోడూరు మండలం వేడంగి, వేడంగిపాలెం, కుమ్మరిపాలెం, కొమ్ముచిక్కాల, జిన్నూరుపాలెం ప్రాంతాల్లో సేవలందిస్తున్నామన్నారు. విశ్వమానవ వేదిక సేవలందిస్తున్న ప్రాంతాల్లో ఎవరైనా అనాధలు, వృద్ధులు, భోజనానికి ఇబ్బంది పడుతున్న వారు 96522 56999 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లుల జ్ఞానేశ్వరి, గుంపుల రవి, నడపన సత్యనారాయణ, వేండ్ర కిట్టూ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో సర్వీసులను వినియోగించుకోవాలి


బస్టాండ్ వద్ద అవగాహనా ర్యాలీ చేస్తున్న ఆర్టీసీ అధికారులు

నరసాపురం: ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్ సుబ్బన్నరెడ్డి సూచించారు. ఆర్టీసీలో చేపట్టిన కార్గో సర్వీస్ మాసోత్సవాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా సరుకుల రవాణా తక్కువ చార్జీలతో అందిస్తున్నామని అన్నారు. 50 కిలో బరువున్న పార్సిల్స్‌ను 10 కిలోమీటర్ల వరకూ డోర్ డెలివరీ చేయడానికి సంస్థ సదుపాయం కల్పించిందని వివరించారు. ప్రైవేట్ కొరియర్ సర్వీస్‌ల కన్నా తక్కువ చార్జీలతో ఈ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గాను మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంచారు. అసిస్టెంట్ డిపో మేనేజర్ టి.ధనలక్ష్మి, ఎస్ఎస్ వర్మ, కార్గో డీఎంఈ రవీంద్రబాబు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీల్లో బంగారు పతకాలు

సాక్షి, భీమవరం: రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలు అండర్–23 ఫాయిల్ విభాగంలో భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎం.వెంకటేష్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించగా, ఎం.సుభాష్ చంద్రకుమార్ ఫాయిల్ విభాగం టీం ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు చెప్పారు. బుధవారం పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇరువురు విద్యార్థులూ కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి డిసెంబర్‌లో పంజాబ్‌లో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే మరో విద్యార్థి లీలాకృష్ణ సబ్రి విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఏవీ సుబ్బరాజు, డీఎస్పీ బండారు శ్రీనాథ్, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ, డైరెక్టర్ ఎం.జగపతిరాజు, ఉపాధ్యక్షుడు సాగి విఠల్ రంగరాజు, కోచ్ జి.కృష్ణమోహన్, పీడీ పి.సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

మిల్లులు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు

తాడేపల్లిగూడెం రూరల్: రైతులు ధాన్యం విక్రయానికి రైస్ మిల్లుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆర్‌బీకే ఇన్‌చార్జీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, రైస్ మిల్లుల ప్రతినిధులతో సమన్వయ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో కే.చెన్నయ్య మాట్లాడుతూ ధాన్యంలో తేమ శాతం చూసే యంత్రాలు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. తేమ శాతం విషయంలో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే సీజ్ చేసి, రెండేళ్ల పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియకు దూరంగా పెడతామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు సిబ్బంది సమన్వయం చేసుకుని ఆర్బీకేల్లో అన్ని పరికరాలు ఉండేలా చూడాలన్నారు. ధాన్యం రవాణాకు ఎవరైనా సొంత వాహనాలను వినియోగించాలంటే ఆర్బీకే సిబ్బందిని, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్‌ను సంప్రదించాలన్నారు.

ముదునూరుపాడులో ముగిసిన కూటములు

పెంటపాడు: దేవుని పరిశుద్ధాత్మశక్తి ద్వారానే స్వస్థత, రక్షణ సాధ్యమని బైబిల్ మిషన్‌అధ్యక్షుడు డాక్టర్ పి. సజీవరావు పేర్కొన్నారు. ముదునూరుపాడు స్వస్థతశాలలో బైబిల్ మిషను ఉపాధ్యక్షుడు అద్దంకి దైవారావు ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న పరిశుద్ధాత్మ కుమ్మరింపు కూటములు బుధవారంతో ముగిసాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. సజీవరావు దేవుని వాక్యం బోధించారు. ఏసుక్రీస్తు ప్రభుని ఆధ్యాత్మిక శక్తిని పొందేందుకు భక్తులు నిరంతరం ప్రార్థనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి జయకవిత, ప్రిన్స్‌జాన్‌వినయ్, ముదునూరుపాడు, జంగారెడ్డిగూడెం ప్రాంతాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.